## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:21 | volume: 1 , Issue: 21 | సోమవారం 18 ఆగస్టు 2025 పేజీలు : 8 వెల : 3.00

## దేశానికి భద్రతా కవచం

### 2035 నాటికి రంగంలోకి సుదర్శన చక్ర



శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించారు. 2035 నాటికల్లా ఈ భద్రతా కవచం పనిచేయడం ప్రారంభిస్తుందని, దేశాన్ని శత్రుదుర్భేధ్యంగా మారుస్తామని ప్రకటించారు. ఈ సుదర్శన చక్రం అనేది దీర్ఘ-శ్రేణి రాడార్లు, ఉపగ్రహాల నుంచి నిఘా ఇన్‌పుట్‌లు, విమానాలు, యూఏవీలు, దీర్ఘ-శ్రేణి ఇంటర్‌సెప్టర్ క్షిపణుల సంక్లిష్ట కలయిక. మన దేశం వైపు ప్రత్యర్థుల నుంచి వచ్చే వైమానిక ముప్పు దేన్నైనా తటస్థీకరించగలదు. ఈ సుదర్శన చక్రం భారతదేశ గగనతలాన్ని శత్రు క్షిపణులు, డ్రోన్‌లు, రాకెట్ల నుంచి రక్షిస్తుంది. అదే సమయంలో ఆ దాడికి ప్రతీకారం కూడా తీర్చుకుంటుంది. శత్రువుపైకి మిస్సైళ్లను సంధిస్తుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు, సాయుధ డ్రోన్‌లను సుదర్శన చక్రం భారీగా ధ్వంసం చేసింది. ఇలాంటి భద్రతా కవచాలను దేశంలోని ప్రధాన ప్రాంతాలన్నింటిలో ఏర్పాటు చేయబోతున్నారు. కొన్ని నెలల క్రితం ఇరాన్ ప్రయోగించిన 500 బాలిస్టిక్ క్షిపణులలో 498ని ఇజ్రాయెల్ ఈ తరహా వ్యవస్థ ద్వారానే న్యూట్రలైజ్ చేయగలిగింది. భారతదేశం ఇప్పటికే అధునాతన రాడార్ సామర్థ్యాన్ని నిర్మించుకుంది. అయితే వివిధ శ్రేణులు, విభిన్న ఎత్తుల నుంచి వచ్చే క్షిపణులను ఎదుర్కోవడానికి బహుళ శ్రేణి ఇంటర్‌సెప్టర్‌లను అభివృద్ధి చేసుకోవాలి. మిషన్ సుదర్శన్ చక్ర కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా తిరిగి దాడి చేసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది. అయితే శత్రు దేశ టార్గెట్‌లను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించే స్వల్ప, మధ్యస్థ, దీర్ఘ శ్రేణి బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను అభివృద్ధి చేస్తోంది. సముద్రం, భూమి నుంచి శత్రు నౌకలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత నావికాదళానికి దీర్ఘ శ్రేణి క్షిపణులు కూడా అవసరం.

## మెత్తబడిన ట్రంప్

### ఆంక్షలు ఉండకపోవచ్చని సంకేతం

- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ఊరట...
- భారత్ ఇప్పుడు రష్యాకు కీలక ఆయిల్ క్లయింట్ కాదన్న ట్రంప్...
- సెకండరీ టారిఫ్‌లు విధించకపోవచ్చని సంకేతాలు...
- అమెరికా నుంచి భారీగా చమురు, గ్యాస్ కొంటున్న భారత్...

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై ఆంక్షలు విధించాల్సిన అవసరం రాకపోవచ్చని ఆయన సంకేతాలు ఇచ్చారు. రష్యా ఇప్పటికే భారత్ రూపంలో ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. పుతిన్‌తో భేటీ కోసం అలాస్కా పర్యటనకు వెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ఫాక్స్ న్యూస్‌తో ట్రంప్ మాట్లాడారు. "పుతిన్ ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయారు.

మిగితా 2లో...

## తెలంగాణకు వర్ష సూచన



తెలంగాణలో భారీ వర్షాలు పడనున్నట్లు తెలంగాణ వెదర్ మ్యాన్ వెల్లడించారు. తెలంగాణ సెంట్రల్, ఈస్ట్ జిల్లాలకు భారీ వర్షసూచన చేశారు. భద్రాద్రి, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్ధిపేట, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అలాగే ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జనగామ, వికారాబాద్, యాదాద్రి, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో సాయంత్రం నుంచి రాత్రి వరకూ మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురుస్తాయని తెలిపారు. నగరం 24 గంటల్లో 30 నుంచి 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావచ్చని తెలిపారు.

## అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలి



- 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు...
- ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాం...
- రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి...
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి...

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు.

మిగితా 2లో...

## గంజాయి మత్తులో యువత

- ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా ఆగని సరఫరా...
- తరచూ వెలుగు చూస్తున్న గంజాయి కేసులు...
- గంజాయిని అరికట్టేందుకు టీజీన్యాబ్ ఏర్పాటు...
- మత్తుకు బానిసలై అక్రమాలు చేస్తున్న యువత...

గంజాయి దీని గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎందుకంటే, ఇదివరకు పట్టణాల్లో అక్కడక్కడ మాత్రమే దొరికే ఈ మత్తు పదార్థం. నేడు గ్రామాల్లోనూ విరివిగా లభిస్తోంది. దీంతో ఎంతోమంది యువత ఈ మత్తుకు బానిసై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. అక్రమార్జనకు అలవాటు పడ్డ కొందరు చాక్లెట్ల మాదిరి ఎక్కడిక్కడ గంజాయి అమ్మేస్తుంటే మరికొందరు చాక్లెట్ల రూపంలో దీన్ని విక్రయిస్తున్నారు. ఇలా వివిధ రూపాల్లో గంజాయి యువత చెంతకు చేరుతూ వారిని పెడదారి పట్టిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా నిత్యం వెలుగులోకి వస్తున్న గంజాయి కేసులే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వం, అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నా గంజాయి సరఫరాకు మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. దీంతో యువత గంజాయి మత్తులో పడి కేసుల్లో చిక్కుకోవడమే గాక, అక్రమాలు, దొంగతనాలు సహా అనేక నేరాలకు పాల్పడుతున్నారు.

మిగితా 2లో...

## వర్షపు నీరు నిల్వకుండా చూడాలి



-రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి...
-కలెక్టర్ పమేలా సత్పతి...
-నగరంలో పలు ప్రాంతాలు పరిశీలన...

కరీంనగర్ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్(డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా.. ప్రజలకు , వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ.. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## అంతా కృష్ణమయం..ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను జాతికి అంకితం చేసిన ప్రధాని...




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలకమైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులను ఆదివారంనాడు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభించారు. ఈ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కొత్త రోడ్ల ప్రారంభంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 20 నిమిషాల్లో చేరుకోవచ్చు. రూ.11,000 కోట్లతో ఈ ప్రాజెక్టులను చేపట్టాను. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను దాదాపు 7,716 కోట్లతో చేపట్టారు. ఢిల్లీ శివారు ప్రాంతాలను కలుపుతూ 76 కిలోమీటర్లు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ప్రాజెక్టుతో అనుసంధానం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానితో పాటు రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎక్స్‌ప్రెస్‌వే పేరు ద్వారక అని, ఈ ఈవెంట్ జరుగుతున్నది రోహిణిలోనని, తాను కూడా ద్వారకాధీష్ గడ్డకు చెందిన వాడినని, అంతా కృష్ణమయంగానే కనిపిస్తోందని అన్నారు. ఆగస్టు మాసం ఫ్రీడం, రివల్యూషన్ రంగులతో కలర్‌ఫుల్‌గా ఉందన్నారు. ఈరోజు ఢిల్లీలో అభివృద్ధి రివల్యూషన్ కనిపిస్తోందన్నారు. కొద్దిసేపటి క్రితమే ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్డు అనుసంధానమయ్యాయని చెప్పారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, గురుగావ్ మొత్తానికి ఈ అనుసంధానం ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి దేశ ఆర్థికవ్యవస్థ, స్వయం సమృద్ధి, దేశ ఆత్మస్థైరంపై తాను ఎంతో భరోసా వ్యక్తం చేశానని, యావత్ ప్రపంచం ఇండియా వైపు చూసినప్పుడు వారి మొదటి చూపు ఢిల్లీపై పడుతుందని అన్నారు. అందువల్ల ఢిల్లీని మనం అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దాలని, అందరూ ముక్తకంఠంతో 'ఇది అభివృద్ధి భారతదేశ రాజధాని' అని నినదించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేఖాగుప్తా నాయకత్వంలో ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం యుమునా నదీ జలాల ప్రక్షాళనకు నిరంతరం కృషి చేస్తోందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ఢిల్లీ సిటీని బయటకు తీసుకువచ్చేందుకు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం అంకుంఠిత దీక్షతో పనిచేస్తుందనే నమ్మకం తనకు ఉందని ప్రధాని అన్నారు.

# మెత్తబడిన ట్రంప్

## ఆంక్షలు ఉండకపోవచ్చని సంకేతం

మొదటి పేజీ తరువాత...

అదే భారత్. ఆ దేశం సుమారు 40 శాతం చమురును కొనుగోలు చేసేది" అని ఆయన అన్నారు. "ఒకవేళ నేను సెకండరీ టారిఫ్‌లు విధించాల్సి వస్తే, అది వారికి చాలా నష్టం కలిగిస్తుంది. అవసరమైతే నేను ఆ పని చేస్తాను. బహుశా ఆ అవసరం రాకపోవచ్చు" అని ట్రంప్ వివరించారు. వాస్తవానికి, ఆగస్టు 27 నుంచి భారత్‌పై 25 శాతం సెకండరీ టారిఫ్‌లు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అలాస్కాలో ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు సఫలం కాకపోతే భారత్‌పై ఆంక్షలు మరింత పెరగవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా ఈ వారం మొదట్లో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు, భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. అమెరికా నుంచి చమురు, గ్యాస్ కొనుగోళ్లను గణనీయంగా పెంచింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య అమెరికా నుంచి భారత్ చమురు, గ్యాస్ దిగుమతులు 51 శాతం పెరిగాయి. అలాగే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ దిగుమతులు 2.46 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది గతేడాది 1.41 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికాతో వాణిజ్య లోటును తగ్గించడం ట్రంప్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి కావడంతో భారత్ చర్యలు సానుకూల ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆంక్షల ప్రతిపాదన అన్యాయమని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. తమ దేశ ఆర్థిక భద్రత, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పింది. అమెరికాతో వాణిజ్య లోటును తగ్గించేందుకు 2025 నాటికి ఇంధన దిగుమతులను 25 బిలియన్ డాలర్లకు పెంచుతామని ప్రధాని నరేంద్ర మోదీ గత ఫిబ్రవరిలోనే హామీ ఇచ్చారు.

# అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాత...

తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలి. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాల. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలి. వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలి. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలి.

# గంజాయి మత్తులో యువత

మొదటి పేజీ తరువాత...



మరి, ఈ గంజాయిని అడ్డుకునే మార్గాలే లేవా? ఈ మత్తుకు బానిస కావడానికి గల కారణాలేంటి గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలేంటి?. మద్యపానం దూమపానం ఆరోగ్యానికి హానికరం! కానీ, వీటికి మించిన ప్రమాదకర, హానికర పదార్థాలు డ్రగ్స్, హెరాయిన్, కొకైన్, హాష్ ఆయిల్, గంజాయి, హైడ్రోఫోనిక్ గంజాయి. ఒక్కసారి వీటికి అలవాటు పడితే అంతే సంగతి. బానిసలుగా మార్చుకుని భవిష్యత్తును నాశనం చేసేదాకా ఈ మత్తు పదార్థాలు వదలవు. వాటిని తీసుకోకపోతే చచ్చిపోతామేమోనన్న భ్రమలోకి తీసుకుపోయి మానసికంగా, శారీరకంగా ఎంతో కుంగదీస్తాయి. విచక్షణ కోల్పోయి వింతగా ప్రవర్తించే స్థాయికి దిగజారుస్తాయి. ఇందుకు చాలా ఉదాహరణలే ఉన్నాయి. ముఖ్యంగా యువత వీటి మత్తులో చిక్కుకుని వారి భవితను చేజేతులా నాశనం చేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోంది. చవకగా దొరుకుందని చెప్పి విచ్చల విడిగా కొనుగోలు చేస్తూ బానిసలుగా మారుతున్నారు. ఫలితంగా రాష్ట్రంలోకి ఎక్కడెక్కడి నుంచో గంజాయి వచ్చి చేరుతోంది. అధికారులు ఎంత అడ్డుకున్నా అది యువత చేతుల్లోకి చేరుతోంది. రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట గంజాయిని తరచూ పోలీసులు పట్టుకుంటూనే ఉన్నారు. సరఫరాను అడ్డుకుంటూ బాద్యులపై చర్యలు తీసుకుంటున్నారు. ఐనా, గంజాయి సరఫరాకు అడ్డుకట్ట పడడం లేదు. ఇటీవల బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికురాలి వద్ద నుంచి రూ. 13.3 కోట్ల విలువైన 13.3 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని డీఆర్ఐ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. జులై 30న కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ దగ్గర నుంచి రూ. 40 కోట్ల విలువ చేసే 400 కేజీల హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణలోకి దేశ విదేశాల నుంచి గంజాయి సరఫరా అవుతోందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా బ్యాంకాక్, నైజీరియా, థాయ్‌లాండ్, మలేషియా సహా ఇతర దేశాల నుంచి గంజాయి రాష్ట్రంలోకి చేరుతోందని అంటున్నారు. విదేశాలతో పాటు ఒడిశా, తమిళనాడు, మహరాష్ట్ర తోపాటు ఏపీ నుంచి కొంత మేర గంజాయి రాష్ట్రంలోకి సరఫరా అవుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఆ రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు చేస్తున్న అనుమానితుల జాబితాను తెలంగాణ పోలీసులు అక్కడి పోలీసులకు అందించినట్లు సమాచారం. అందులో ఏపీలో 230 మంది, ఒడిశాలో 100 మంది, తమిళనాడులో 35 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా గంజాయిని తరలించడానికి, రోడ్డు మార్గాలతో పాటు ప్రధానంగా రైలు మార్గాలను ఎంచుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.



# పోయిన ఫోన్ వెతికి పట్టుకున్న పోలీసులు




**మల్యాల, ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలం తకల్లపెల్లి గ్రామానికి చెందిన గుండా చందు మొబైల్ ఫోను ట్రాక్ చేసి వెతికి పట్టుకొని అప్పగించినట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. గత 2 నెలల క్రితం తకల్లపెల్లిలో జరిగిన ఓ ఫంక్షన్ లో మొబైల్ ఫోన్ పడిపోయినట్లు ఫిర్యాదు చేశాడు. దీంతో సిఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసి ఫోను ట్రాక్ చేసి వెతికి పట్టుకొని ఫిర్యాదుదారుడికి అందించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# ఓం శ్రీ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**మల్యాల, ఆగస్టు 17(మన వార్త ప్రతినిధి)**
మల్యాల కేంద్రంలోని తూర్పువాడకు చెందిన ఓం శ్రీ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాడు చిలిపి కృష్ణుడు చేసిన విన్యాసాలకు గుర్తుగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందనంత ఎత్తులో ఉట్టిని కట్టి యువకులంతా ఒకరి భుజాలపై ఒకరు నిలబడి ఉట్టి కొట్టారు. దాన్ని అందుకునేందుకు యువకులు చేసిన ప్రయత్నాలు చూపరులను ఆధ్యాంతం ఆకట్టుకుంది. గ్రామంలో కనుమరుగైపోతున్న ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యూత్ సభ్యులను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రాయకొండ నరేష్ తో పాటు, పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.


## దేశీ గోవంశ రక్షణ సంవర్తన సమితి విశ్వహిందూ పరిషత్ కరీంనగర్ విభాగ్

# వేములవాడ లో జరిగిన సమావేశం విజయవంతం




**వేములవాడ ఆగస్టు 17 (మన వార్తా ప్రతినిధి)**వేములవాడ పట్టణంలోని స్థానిక నిత్య అన్నదాన సత్రం నందు ఈరోజు విశ్వహిందూ పరిషత్ దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం జరిగింది ఇట్టి సమావేశంలో 8 మండల కార్యకర్తలు ప్రముఖులు అందరు కూడా సమావేశానికి హాజరై భవిష్యత్తు కార్యాచరణ గురించి జాతీయ సహ ప్రముఖ్ ఆకారపు కేశవరాజు వారి ఆధ్వర్యంలో గోసంరక్షణకు చేపట్టిన కార్యక్రమాల గురించి గ్రామాలు రైతుల దగ్గరికి విశ్వహిందూ పరిషత్ గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాలు అలాగే గోమాత నుండి లభించే పాలు పెరుగు నెయ్యి పెడ మూత్రంలో ఉన్న ఔషధ గుణాలు ఉన్నాయని మరియు వీటిలో ఉన్న పోషక విలువలు ఆరోగ్య గుణాలు అందరికీ తెలియజేశారు క్యాన్సర్ నిరోధక శక్తిగా ఉంటుందని తెలియజేశారు చేపట్టడం గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది హిందువులకు ఆవు ఆరాధ్యమైనది. ఆవులో సకల దేవతలు ఉంటారని పురాణాలు చెపుతున్నాయి. ఆవు పాదాల్లో పిత్రుదేవతలు, అడుగుల్లో అకాశ గంగ, స్థనాలలో చరుర్వేదాలు పాలు పంచామృతాలు, కడుపు కైలాసం, ఇలా ఒక్కొ భాగంలో ఒక్కో దేవతకు నివాసంఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ మండల శాఖ దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి ప్రముక్ రేగురి లక్ష్మణ్ సహ ప్రముక్ గా కావాళ్ల మహేష్ మరియు మహిళా విభాగంలో దైత శ్రీలత కావాళ్ల లాస్య గోరంట్ల రాధిక రేగురి కళ్యాణిగా నియమించారు ఈ యొక్క దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షతన ఎనుగంటి మధుసూదన్ రావు గారి అధ్యక్షతన ముఖ్య అతిధులుగా జాతీయ సహ ప్రముఖ ఆకారపు కేశవరాజ్,గోరక్ష ప్రాంత తోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్ ఎస్ ఆర్ ఆర్ కె అధ్యక్షులు బుస శ్రీనివాస్ కటకం కిషన్ మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు స్వరూప రాణి మరియు సహకార దర్శి గడప కిషోర్, రాములు గౌడ్ జిల్లా ప్రముక్ మూసుకు సంతోష్ రెడ్డి నగర కార్యదర్శి గౌరిశెట్టి శ్రీనివాస్ వేములవాడ మండల గోరక్ష ప్రముఖ్ రేగురు లక్ష్మణ్ సహ ప్రముఖ్ కావల్ల మహేష్ ముత్యపు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు

## పార్టీపరంగా రిజర్వేషన్లు మొసపూరిత మగును సుప్రీం కోర్టుకెళ్ళి గడువు పొంది, కేంద్ర ఆమోదంతో చట్టబద్ధంగా ఎన్నికలు జరపాలి...



**-పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా.....**
**వేములవాడ , ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి )**
కేంద్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లులు మరియు ఆర్డినెన్స్ పెండింగ్లో ఉండడం,రాష్ట్ర బీజేపీ నేతలు 42 శాతం రిజర్వేషన్లలో చేర్చిన 10 శాతం ముస్లింల రిజర్వేషన్లను తొలగిస్తేనే కేంద్రాన్ని ఒప్పిస్తామని ఘంటా పతంగా చెబుతుండటంతో,చేసేది లేక రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకనే రిజర్వేషన్లు అమలగునని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో,కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ఆమోదం లేకుండానే పార్టీల పరంగా రిజర్వేషన్లను ఇచ్చి ,ఇతర పార్టీలను కూడ ఒప్పించే ప్రయత్నాలు చేయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం బలంగా ఉన్నట్లుగా, తెలుస్తున్నదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. పార్టీల పరంగా రిజర్వేషన్లు కేటాయిస్తే మొసపూరితమగునని,చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహిస్థామని మాట ఇచ్చి ఉన్నందున,అలాగే అసెంబ్లీ సాక్షిగా డిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని,ప్రధానిని, రాష్ట్రపతిని కల్పిస్తామని కూడ మాట ఇచ్చిన మేరకు,మాట నిలబెట్టుకొనుటకై మరో మారు అఖిలపక్షంతో,బీసీ మేధావులతో,సామాజికవేత్తలతో,న్యాయనిపుణులతో డిల్లీకి వెళ్లాలని,అవసరమైతే బీసీ నేతలతో డిల్లీ దిగ్బంధం చేసైనా రిజర్వేషన్లు సాధించాలని నరేందర్ అన్నారు. మూడు నెలల్లో ఎన్నికలు జరుపాలని హైకోర్టు ఇచ్చిన గడువు సమీపిస్తున్నందున,సుప్రీం కోర్టును ఆశ్రహించి మరింత గడువు తీసుకొని,తమిళనాడు సిఎం జయలలిత డిల్లీలోనే మఖామ్ వేసి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావుపై ఎన్నో పార్టీలతో ఒత్తిడి తెచ్చి 69 శాతం రిజర్వేషన్లను సాధించి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్పించారని నరేందర్ గుర్తూ చేస్తూ,రేవంత్ రెడ్డి సిఎం కూడ ఢిల్లీలోనే మకాం వేసి రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధించాలని,బీసీ మరో బిల్లు విద్య, ఉపాధి, ఉద్యోగాలకు సంబంధించిన బిల్లు ఊసే లేదని,అట్టి బిల్లును కూడ సాధించాలని నరేందర్ అన్నారు.

## పేద దళిత కుటుంబాన్నిప్రభుత్వపరంగాఆదుకోండి, సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్..



**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , మరియు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి....**
**వేములవాడ , ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి )**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎదురుగట్ల మల్లయ్య కుటుంబానికి చెందిన పెంకుటిల్లు గత వారం ,పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మల్లయ్య దంపతుల ఇల్లు పూర్తిగా వర్షాలకు కూలిపోవడం జరిగింది. రోడ్డుమీదికి వచ్చిన పరిస్థితి ఏర్పడింది. ఎదురు గట్ల మల్లయ్యదంపతుల కుటుంబం పూర్తిగా పేదవారు కావడం వల్ల కూలిపోయిన ఇల్లును మరమ్మత్తులు కూడా చేసుకునే ఆర్థిక పరిస్థితుల లేని, ప్రతిరోజు భార్య భర్తలు కూలీ చేసుకుంటూనే బతికే పరిస్థితి కాబట్టి ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ఆ కుటుంబాన్ని ఇల్లు నిర్మాణానికి సరిపడే ఆర్థిక సహాయం అందించాలని, ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలకవర్గాలకు, అధికార యంత్రంగానికి మండల సిపిఎం పార్టీ పక్షాన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, మరియు అధికారి యంత్రాంగానికి పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా
## హబ్సిజ కేఫ్ అండ్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 17 మన వార్త:** అల్వాల్ సర్కిల్ లోని మచ్చబొల్లారం డివిజన్, కౌకూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హప్సజ కేఫ్ అండ్ రెస్టారెంట్ ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ రెస్టారెంట్‌ను నలుగురు యువకులు కలిసి ప్రారంభించడం హర్షణీయ విషయం. ఇలాంటి యువతను ప్రోత్సహించడం, వారికి తోడ్పాటు అందించడం సమాజం బాధ్యత. ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు. కేఫ్ నిర్వాహకులు హర్ష, ప్రణీత్, సాయి నికిల్, జశ్వంత్ పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు డోలీ రమేష్, డిల్లీ పరమేశ్, జావేద్, ప్రశాంత్, దేవేందర్, అరుణ్, రవి, మహమ్మద్ అఫ్జల్, మల్లేష్ యాదవ్ తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అశోక్ వివాహానికి హాజరైన నాయకులు



**దేవరకద్ర,ఆగస్టు17(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయపల్లి గ్రామానికి చెందిన ధరూరు భాగ్యమ్మ– కొండన్న కుమారుడు అశోక్ కుమార్–నందిని వివాహ కార్యక్రమంలో పాల్గొని మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగూరు విజయేందర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,మాజీ ఎంపిటిసి సభ్యులు రామచందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండన్న,జనరల్ సెక్రెటరీ రాఘవులు,జి.కురుమన్న, జానకి రాములు,రవి,లక్ష్మన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ...



**జమ్మికుంట, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి ):**
జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో జగ్గయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పొనగంటి బాపురావు తండ్రి పొనగంటి మధునారావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ సతీష్ రెడ్డి,డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు,పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్,జమ్మికుంట తాజా,మాజీ కౌన్సిలర్ రాజు,ఇల్లందుకుంట దేవాలయ మాజీ ఛైర్మెన్ కోరి,అజయ్,రవి,లింగయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షంతో ఇల్లు కూలిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీటీసీ...




**ఇల్లంతకుంట,ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి):**
రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన బేజ్జంకి బాబు వారి ఇల్లు కూలిపోయింది. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న గ్రామా మాజీ ఎంపీటీసీ తీగల పుష్పాలత అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం పుష్పలత మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బాబుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని,అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజలందరు వర్షాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మని లక్ష్మి మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బేజ్జంకి తిరుపతి,మహిళా శాఖ అధ్యక్షురాలు జేరుపోతుల కళ్యాణి,దమ్మని లక్ష్మణ్,బేజ్జంకి రమేష్,లింగాల తిరుపతి,వేదిరే శేఖర్,దమ్మని వినోద్,బర్ల చంద్రం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు



**–గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ వారి అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి....**
**–వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్....**
**వేములవాడ ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి )**
ఈరోజు పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధిలోని డి.జే యజమనులతో సమావేశం నిర్వహించి డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి.ఐ గమాట్లాడుతూ..... నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డి.జే నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని వేములవాడ పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డి.జే లకు అనుమతి లేదు అనిహొస్పష్టం చేశారు.

## శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం 16వ వార్షికోత్సవం మహేష్ చెలిమెల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 17 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని మచ్చ బొల్లారం శివమ్ బావి, రుక్మిణి ఎంక్లేవ్, శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అధ్యక్షుడు మధుపాల్, మహేష్ చెలిమెల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ సీనియర్ లీడర్ మహేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అలాగే బిఆర్ఎస్ కార్యకర్తలు జావీద్,ప్రశాంత్ రెడ్డి, దేవేందర్,అరుణ్, రవి, ఉమేష్,సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ వాసులు వార్షికోత్సవ కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మైనంపల్లి ఆదేశాల మేరకు నీటి నిల్వ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు హైడ్రా



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 17 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని కౌకూర్ వరద సమస్యలపై మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో ఇన్‌స్పెక్షన్ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కౌకూర్ లోని లోతట్టు ప్రాంతాలు ప్రశాంతి విహార్ కాలనీ, విల్లా ఆర్చిడ్స్, జనప్రియ ఆర్కేడియా కాలనీలు వరద నీటి ప్రవాహం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యపై స్పందించిన మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు, ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్, జిహెచ్ఎంసి హైడ్రా శాఖ అధికారులతో పాటు కాలనీ పెద్దలతో కలిసి నీటి నిల్వ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. శాశ్వత పరిష్కారం కోసం జరిగిన చర్చల్లో నిపుణులు మాట్లాడుతూ, ఈ సమస్యను అధిగమించాలంటే రెయిన్ స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం ద్వారానే సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమని సూచించారు. ఈ ఇన్‌స్పెక్షన్ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 133 డివిజన్ డి.ఈ రఘు హైడ్రా ఆల్వాల్ సర్కిల్ మార్షల్ మునిరత్నం,రిటైర్డ్ కార్నల్ ప్రశాంత్, వెంకట్,తివారి బాలనర్సింహా,రామకృష్,సుభాదర్ యాదవ్ లక్ష్మణ్, చౌబెయ్,సుఖీబీర్,వివేక్ కుమార్ పాల్గొన్నారు.

## 'కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహులు కెఎం.పాండు' జయంతి వేడుకలు




**–ఘనంగా "కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహులు కెఎం.పాండు" జయంతి వేడుకలు...**
**కుత్బుల్లాపూర్, ఆగష్టు 17(మన వార్త ప్రతినిధి రాజు)**
చింతల్ ప్రధాన రహదారిలోని కెఎం. పాండు మార్గ్ లో కార్పొరేటర్ కూన గౌరీష్ పారిజాత ఆధ్వర్యంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కెఎం.పాండు 81వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొని బాపూ కెఎం. పాండు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కెఎం.పాండు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తన జీవిత పర్యాంతం కృషిచేసిన మహోన్నత నాయకులు, ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన చిరస్మరణీయ నేత కెఎం.పాండు అని అన్నారు. వారి బాటలోనే నేడు వారి కుమారుడు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కూడా ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తూ తండ్రికి తనయుడిగా పేరు గడిస్తూ నియోజకవర్గ అభివృద్ధికై పనిచేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోనే సాధ్యం కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగష్టు17(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చిత్తరమ్మ దేవస్థానం వద్దకు నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు,ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రం ప్రజా సంక్షేమంలో,సాంకేతిక రంగంలో, పరిశ్రామిక రంగంలో, విద్య, ఉపాధి రంగాలు అభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమా పథకాలను అందరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమానికి ఈ ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులుఅ పాల్గొన్నారు..

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్, ఆగష్టు 17(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్,దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలలో లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దొరల అరాచకాలను, మొగులాయి దౌర్జన్యలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడికి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ, సామాజిక సమానత్వం, కుల, మతాల వివక్ష లేకుండా సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తి తో ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవనికి, ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ మహారాజ్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ముద్దాపురం మాధన్ గౌడ్, దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం అధ్యక్షులు పటేల్ గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు వెండి రవి, ప్రధాన కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, కోశాధికారి రవి కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్య ప్రకాశ్ గౌడ్, కార్యనిర్వాహణ అధికారి మైసగోని బాలరాజ్ గౌడ్, ఆల్వాల్ ఉపేందర్ గౌడ్, సభ్యులు రమేష్ బాబు గౌడ్, శివరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తో పాటు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ ఆగస్టు 17 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త పెద్ది శంకర్ భాగ్యలక్ష్మి మనుమరాలు ఆద్య పుట్టినరోజు వేడుకలు రిమ్మనగూడ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొని చిన్నారి ఆద్య తండ్రి పెద్ది వినయ్ దంపతులకు శాలువాతో సత్కరించి యాదగిరి గుట్ట, రేణుకా ఎల్లమ్మ ఆలయం ప్రసాదం అందజేసి చిన్నారి ఆద్య ను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు వర్షిత,సముద్రాల ఆంజనేయులు శోభారాణి తదితరులు పాల్గొన్నారు

# గోల్ చిత్రం సంతోష్ సినిమా టాకీస్ లో ప్రారంభం




**గజ్వేల్ ఆగస్టు 17 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ సంతోష్ సినిమా టాకీస్ లో సోమవారం నుండి ప్రారంభం, చిల్డ్రెన్స్ ఫిల్మ్ అవార్డ్ పొందిన పిల్లల సినిమాను...స్పెషల్ మార్నింగ్ షో ఉదయం 9 :30 గంటలనుండి 11:30 వరకు సంతోష్ 70 గజ్వెల్, ప్రజ్ఞాపూర్ థియేటర్ లో తెలంగాణ చిల్డ్రెన్స్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్.శ్రీ అల్లం వినోద్ రెడ్డి, మరియు సబ్ డిస్ట్రిబ్యూటర్,బత్తిని నరేష్, గజ్వేల్...ఈనెల ఆగస్ట్ 18 నుండి 23 వరకు మళ్ళీ ప్రారంభించనున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గోల్ చిత్రం రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ల, జిల్లా విద్యాధికార్ల ఉత్తర్వుల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. కావున అన్ని యాజమాన్యాల పాఠశాలల వారు వారి వారి పిల్లలను తప్పక ఈ సినిమాను చూపించగలరని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..



**జమ్మికుంట/హుజూరాబాద్, ఆగస్టు 17( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలో మరో విషాదం చోటుచేసుకుంది.చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మాసిపోకముందే రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు.పట్టణంలోని కిందివాడకు చెందిన పోలీస్ హెూంగార్డు బొడిగ తిరుపతి కుమారుడు బొడిగ సందీప్ (25) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. సమాచారం ప్రకారం, ఆదివారం రోజు ఉదయం బతుకమ్మ సౌలల్ల వద్ద సందీప్ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది.ఉదయమే తన స్నేహితులు,పరిచయస్తులను కలిసిన సందీప్ ఇంతలోనే అలా జరిగిపోవడం కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.పట్టణంలో విషాదాన్ని నింపింది.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ షేర్ జన్మదిన వేడుకలు...




**రామాయంపేట ఆగష్టు 17(మన వార్తా ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలను రామాయంపేట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడి కృపా కటాక్షాలతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్లతో ఉండాలని ఆ భగవంతుడు ని కోరుకున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో రామయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, నిజాంపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు కన్నాపురం కృష్ణగౌడ్, చింతల రాములు, మద్దెల రమేష్, దాకి శ్రీనివాస్, సిద్ధారెడ్డి, లంబాడి శ్రీనివాస్, మంగ్య, వోద్ధిస్వామి హస్నావుద్దీన్, నీలరాజు, పాతూరి సాయి, గాపు పరమేశ్వర్, సురేష్ నాయక్, మహేష్ నాగార్జున చేవూరి సిద్ధిరాములు, చందు, తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా రేషన్ కార్డుల పంపిణీ...



**జహీరాబాద్, ఆగష్టు 17 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విజవంతంగా కొన సాగుతుందని బూచినెల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి వెంకట్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ మండలం బుచినెల్లి గ్రామంలో అర్హులైన పేదలకు ఆదివారం రేషన్ కార్డుల ప్రోసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బుచ్చినెల్లి గ్రామంలో 30 కొత్త రేషన్ కార్డులు, 110 అదనపు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చి, మొత్తం 140 రేషన్ కార్డులను అందజేయడం జరిగిందని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను అందజేయడం సిఎం రేవంత్ రెడ్డి ఆశయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి దశరథ్, ఖలీల్, ముజీబ్, లాజర్, అజీమ్, రౌఫ్, ఖాదర్, మహేష్, తుల్జారామ్ తదితరులు పాల్గొన్నారు.

# మన బెంద్రం మన పేదల కోసం...



**-బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట ఆగస్టు 17 (మనవార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో పేద కుటుంబానికి చెందిన జోగు చంద్రవ్వ-మల్లయ్య కూతురు అఖిల-వేమన్ వివాహానికి ఆదివారం 10వేల రూపాయల రూపాయల విలువ గల టేకు మంచాలను బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహలకు ఎల్లపుడు సహాయాలు అందిస్తూనే వుంటామన్నారు.ప్రతి ఆడబిడ్డ పెండ్లిలకి కల్యాణ కానుకగా అందిస్తూనే ఉంటామన్నారు.గ్రామాలలో యువకులు,సేవా ప్రతినిధులు సమాచారం అందించాలన్నారు.ఈ సహయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిధులు బొల్లం రాంసాగర్,కామల్ల ఎల్లెష్,అంతగిరి అనిల్,పోతుగంటి శ్రీనివాస్,జేరిపోతుల కనుకయ్యా,కడకుంట్ల రాజమల్లు,శ్రీనివాస్,రాజయ్య,మల్లయ్య,నరేష్ తదితరులు నూతన వదువును ఆశీర్వదించారు.

# పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు



**జహీరాబాద్, ఆగష్టు 17 (మన వార్త):** పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు జహీరాబాద్ మండలం హెుతి బి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద ఉన్న నగదు 55 వేల 3 వందల 50 రూపాయలను, 7 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## వేములవాడ మండల శాఖ దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి ప్రముక్ రేగురి లక్ష్మణ్ ,సహ ప్రముక్ గా కావళ్ల మహేష్..



**వేములవాడ ఆగష్టు 17(మనవార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణంలోని స్థానిక వాసవి నిత్యాన్నదాన సత్రం నందు దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో వేములవాడ మండల గో వంశ రక్షణ సంవర్ధన సమితి ప్రముఖ్ గా రేగురి లక్ష్మణ్ సహ ప్రముఖ్ గా కావాళ్ళ మహేష్ గా నియమించారు ఇట్టి కార్యక్రమనికి అఖిలభారత సహ ప్రముఖ్ ఆకారపు కేశవరాజు గారు మరియు ప్రాంత టోలి సభ్యులు రాధాకృష్ణ రెడ్డి గారు జిల్లా అధ్యక్షులు ఎనగంటి ప్రసాద్ రావు చేపూరి అశోక్ బుస్సా శ్రీనివాస్ ముస్కు సంతోష్ పాల్గొన్నారు .అనంతరం వేములవాడ మండల గో వంశ రక్షణ సంవర్ధన సమితి ప్రముఖ్ లక్ష్మణ్ సహ ప్రముఖ్ కావల్ల మహేష్ మాట్లాడుతూ తమ నియమాకానికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ రహదారిపై లారీలలో ఇసుక లోడింగ్ పార్కింగ్




**-ఎఎస్పి శివం ఉపాధ్యాయ అదేశాలతో ఎన్ఎచ్ పై లారీలను తీశారు,మళ్ళీ ఇదే తీరుగా లారీలు ఎన్ఎచ్ పై నిలుపుదల..**

**-వట్టించుకోని జాతీయ రహదారి అధికారులు,ఇంజనీర్లు, పోలీసులు...**

**వాజేడు ఆగస్టు 17 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలోని ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్లు 163 వ జాతీయ రహదారిపైన లారీలలో దర్జాగా లోడింగ్ చేస్తున్నారు.పార్కింగ్ స్థలంలో టేకులగూడెం క్వారీలో ఏర్పాటు చేయకుండానే,ఇసుకను తీసుకొనిపోవు లారీలను పార్కింగ్ స్థలంలో నిలుపుదాల చేయకుండా,163 జాతీయ రహదారిపై టేకులగూడెం ఇసుక క్వారీ నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టపై వరకు రేజింగ్ కాంట్రాక్టర్లు జాతీయ రహదారిపైన పార్కింగ్ చేయించారు.ఇసుక లారీలు 163 వ జాతీయ రహదారిపై సుమారుగా 200 లారీలు ఉండడంతో తెలంగాణ, ఛత్తిస్గడ్ రాకపోకలు చేస్తున్న భారీవాహనాలకు,ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.టేకులగూడెం ఇసుక క్వారిలో లోడింగ్ కు వచ్చిన లారీలను నిలుపుదల చేయు స్థలం సరిపోయేంత లేకున్నా టిజీఎండిసి అధికారులు,పిఓ క్వారీలో లోడింగ్ కు పర్మిషన్ ఇచ్చారు.ఈ నెల 8 వ తేదీన ఏటూరునాగారం ఎఎస్పి శివం ఉపాధ్యాయ అదేశాలతో జాతీయ రహదారిపై లారీలను క్వారీ నిర్వాహకులు,స్థానిక పోలీసులు పంపించేశారు.మరల అదే తీరుగా వందల లారీలను ఎన్ఎచ్ పై దర్జాగా పెడుతున్నారు.163 జాతీయ రహదారిపై నూతనంగా కడెకల్ గ్రామం నుండి టేకులగూడెం తెలంగాణ రాష్ట్ర సరివాద్దు లోటపేట గండి వరకు 9 కోట్ల రూపాయలతో తారు వేస్తుండటంతో ఇసుక లారీలు రోడ్డుపై పార్కింగ్ చేయడంతో రహదారి పగుళ్ళు,ధ్వంసం అవుతున్నది.ఛత్తిస్గాడ్ నుండి వాజేడు,తెలంగాణ రాష్టనికి వెళ్ళివస్తున్న వాహనాదారులు, ప్రయాణికులు టేకులగూడెం ఇసుక క్వారీలో 163 వ జాతీయ రహదారిపైన లోడింగ్ చేయకుండా,లారీలను జాతీయ రహదారిపై నిలుపుదల చేయకుండా జాతీయ రహదారి అధికారులు,ఎన్ఎచ్ ఇంజనీర్లు,పోలీసులు,టిజీఎండిసి పిఓ చర్యలు తీసుకొవలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు...



**రామాయంపేట ఆగష్టు 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి 63వ జన్మదిన పురస్కరించుకొని తొనిగండ్ల గ్రామంలో కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్త రాజేందర్ గుప్తా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు కేసీఆర్ వెంట ఉండి పోరాటం చేసిన నాయకుడు సుభాష్ రెడ్డి అని, తెలంగాణ పునర్నిర్మానంలో భాగంగా 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్సీగా ప్రజలకు ఎన్నో సేవలు చేసిన శేరి సుభాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్త రాజేందర్ గుప్తా, బనప్ప గారి నర్సారెడ్డి, బిక్షపతి, సుధాకర్ రెడ్డి, మల్లేశం, శేఖర్, రాజు, భాస్కర్ రెడ్డి, నాగరాజు, అంజిరెడ్డి తదితరుల పాల్గొన్నారు

# రాయితీపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు ఆహ్వానం..



**-మండల వ్యవసాయ అధికారి ఎం.సురేష్ రెడ్డి..**

**ఇల్లంతకుంట,ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని రైతులు రాయితీపై వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.సురేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ 2025%-%26 సంవత్సరానికి గాను ఐదు ఎకరాల్లోపు భూమి కలిగిన ఎస్సీ,ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం రాయితీ,ఇతర రైతులకు 40 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు.బ్యాటరీ స్ప్రేయర్,రోటవేటర్,కల్టివేటర్,బ్రష్ కట్టర్,సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్ వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.రాయితీ పొందడానికి అర్హత గల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసి ఉండాలని,అలాగే మట్టి నమూనా పరీక్షలు పూర్తి చేయాలి అని స్పష్టం చేశారు.దరఖాస్తుతో పాటు రెండు పాస్పోర్ట్ సైజు ఫొటోలు,ఆధార్ కార్డు,పాస్బుక్,బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ కాపీలు జతచేయాలని సూచించారు.రైతులు“ఈ నెల 23వ తేదీ లోపు” సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని మండల వ్యవసాయహౌఅధికారి కోరారు.

# ఒక ప్రత్యేకమైన ఆహ్వానం అందిందినాకు ఇదొక ప్రత్యేకమైన అనుభూతి...



**-మాజీమంత్రి కేటీఆర్..**

**గంభీరావుపేట ఆగస్టు 17 మనవార్త ప్రతినిధి..** ప్రతి అమ్మాయి తన వివాహానికి నాన్న ఆశీర్వాదం, అన్నయ్య అండ కావాలని కోరుకుంటుంది.కానీ నా చెల్లి తన నాన్న, అన్నయ్యను కోల్పోయిన తర్వాత ఆ లోటును తీర్చమని నన్ను పిలిచింది.ఆమె ఆహ్వానం నాకు కేవలం ఆహ్వానం కాదుఅది నా మీద ఉంచిన నమ్మకం, ఒక అన్నయ్యపై ఉంచిన ఆశ.ఆ ఆడబిడ్డ ఆహ్వానం నా మనసును కదిలించింది. ఆమె కోరికను గౌరవించడం నా బాధ్యతగా, కర్తవ్యంగా భావించానునికార్సయిన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ బలం, బలగం. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేశారు. కరోనా విపత్తు సమయంలో వారు మరణించారు. ఆ తర్వాత ఆ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వారి కుమారుడు ధ్యానబోయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. తాను చనిపోయిన తన అవయవాలు జీవన్ దాన్ కు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించాను...ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినది.ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయి.. మనందరికీ ఒకటే కుటుంబం అని.చెల్లెలు నవిత-సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయాణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. మీకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇస్తున్నాను.

## వినాయక ప్రతిష్ఠాపనకు పోలీసుల అనుమతి తీసుకోవాలి




**జహీరాబాద్, ఆగష్టు 17 (మన వార్త):** వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన కు తప్పని సరి పోలీసుల అనుమతులు తీసుకోవాలని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ తెలిపారు. ఈ నెల 27 వినాయక చవితి ఉన్నందున జహీరాబాద్ పట్టణంలో వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన చేసే వినాయక ప్రతిష్ఠాపన కమిటి సభ్యులు పోలీస్ పోర్టల్ లో దరఖాస్తుకు చేసి అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు.

## టీపీసీసీ ఎస్సీ విభాగం మీటింగ్ లో పాల్గొన్న రాజభద్రయ్య



**హనన్ వర్తి ఆగస్టు 17(మనవార్త ప్రతినిధి):** హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ విభాగం కార్యనిర్వాహక కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. టీపీసీసీ అధ్యక్షులు నాగరిగారి ప్రీతం అధ్యక్షతన జరిగిన సమావేశానికి టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య హాజరయ్యారు. సమావేశంలో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి మాట్లాడుతూ. రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అనుసరించాల్సిన విధి విధానాల గూర్చి వివరించారు. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్ బాబు,భూపాలపల్లి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దండు రమేష్,వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు తూళ్ల రవి,హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్,జల్లపల్లి నరేందర్, బొడ్డు అనిల్, అర్షం అశోక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లి గ్రామంలో కేసీఆర్ కిట్ ల పంపిణీ..



**ఇల్లంతకుంట ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి):** మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు కేటీ అర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో బాగంగా ఆదివారం ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో కేసీఆర్ కిట్ లను తల్లీ బిడ్డలకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎంద్ర చందన్ మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్రంలో ఐదు వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో కేసీఆర్ కిట్ల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదని కేసీఆర్ కిట్ లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి అని కేసీఆర్ మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడంలేదనీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తోటపెల్లి తిరుపతి,జెట్టి నాగరాజు,ఐరెడ్డి అఖిల్ రెడ్డి,జెట్టి నవీన్,పోరెడ్డి హరికాంత్ రెడ్డి,నర్సింగోజు శ్రవణ్,యాగండ్ల ప్రశాంత్,ఎంద్రా వెంకటేష్, రామగిరి ప్రవీణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి




**జహీరాబాద్, ఆగష్టు 17 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండల పరిధి గ్రామాలలో గణేష్ విగ్రహాలు పెట్టె నిర్వాహకులు పోలీసుల అనుమతులు తీసుకోవాలని హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ అన్నారు. ఆదివారం హద్నూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ దోమ సుజిత్ ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ గ్రామాలకు చెందిన చిన్న, పెద్ద తేడా లేకుండా గణేష్ మండవ నిర్వాహకులు policeportal.tspolice.gov.in లింక్ పై గణేష్ మరియు మండపం వివరాలు అన్ని పైన తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలన్నారు. సరైన సమాచారం ఇచ్చినచో మండపాలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సరైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన చిమ్ముల నాగేందర్ రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 17 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి కర్కపట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిమ్ముల నాగేందర్ రెడ్డి వినోద దంపతులు 25 000 రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా పాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రధాన డోర్స్ కోసం 25వేల రూపాయల విరాళం అందజేసిన నాగేందర్ రెడ్డి వినోద దంపతులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాళ్ల బండి బాలకృష్ణ , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కనక దుర్గాదేవి, పోచమ్మ బోనాలకు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆహ్వానం



**ఆగస్టు 17. మన వార్తప్రతినిధి.** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లోని పడకల్ గ్రామంలో ఈనెల 22వ తేదీ రోజు జరిగే కనక దుర్గాదేవి, పోచమ్మ బోనాలకు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఆహ్వానించిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, లట్టుపల్లి రమాదేవి, శతాబ్ది టౌన్షిప్ ఎండి కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మాజీ ఎంపీటీసీ జోగు రమేష్,మాజీ సర్పంచ్ కే.శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం యాదవ్, నాయకులు ఎల్ జగ్గారెడ్డి, జలంధర్ రెడ్డి, రబ్బానీ , బిక్షపతి ,పరిసర గ్రామాల ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యూ జే (ఐజెయు )2 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..




**గంభీరావుపేట. ఆగస్టు 17 మనవార్త ప్రతినిధి..** టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడిగా బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంతోష్ చారి, కోశాధికారిగా నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలుగా పల్లె శ్రీనివాస్ బ్రహ్మచారి అర్జున్ రెడ్డి, సలహాదారులుగా సిరిపురం అంజయ్య పెరియర్ రామస్వామి ఏడబోయిన శంకర్ రమేష్ గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన నారాయణ షేక్ షబ్బీర్ మిట్టపల్లి బాలరాజు భరత్ తోక దేవదాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, జాతీయ మాలల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## బీసీ సమస్యల సాధనకై ఆగస్టు 25న ఇంద్ర పార్క్ వద్ద జరిగే సత్యగ్రహ దీక్షను విజయవంతం చేయండి



**–తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్...**

**వరంగల్ ఆగస్టు 17(మనవార్త ప్రతినిధి):** వరంగల్ మీడియా పాయింట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో నిర్వహించి సత్యాగ్రహ దీక్ష వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన బీసీ నాయకులు ఈ నెల 25 న రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరగబోయే 42 శాతం రిజర్వేషన్ల అమలు లక్ష్యంగా చేసే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ కోరారు ఈ సందర్భంగా భరత్.మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ లపై రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి అధికా రాలు వినియోగించు కోకుండా, కేంద్రంపై నెట్టి తప్పించుకునే మార్గాలు చూస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చిందని, సుప్రీం కోర్టులో మాండమస్ పిటిషన్ వేయాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసే భాధ్యత విస్మరించొద్దని అన్నారు. అన్ని పార్టీల మద్దతుతో ప్రత్యామ్నాయ మార్గా లు వెతికి 42 శాతం రిజర్వేషన్ సాదించాల న్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరు గుబాటు యుద్ధం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చిత్తారి రజిత సంజీవ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి పాల రంజిత్ కుమార్ గుడికందుల వీరేశం,బీసీ నాయకులు వేముల శ్రీకాంత్,నారాయణ,బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తురాయి రజిని, వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ తదితరులుఎ పాల్గొన్నారు.

## వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి..




**–ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్...**

**ఇల్లంతకుంట, ఆగస్టు 17 (మనవార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని ప్రతి గ్రామంలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి మండపంలో రోజూ రాత్రి యువకులు నిద్రించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు. మండపాల నిర్వాహకులు గణేష్ చతుర్థి విగ్రహ స్థాపన,శోభాయాత్రలకు సంబంధించిన అనుమతుల కోసం పోలీస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. "దరఖాస్తు చేసుకోవాల్సిన" లింకు పేరు (వెబ్సైట్ లో: పోలీస్ పోర్టల్ డాట్ టిఎస్ పోలీస్ డాట్ గోవ్ డాట్ ఇన్) ఈ లింకు ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు అందుబాటులో ఉంచిన ఈ పోర్టల్ ద్వారా గణేష్ ఉత్సవ కమిటీలు సులభంగా వివరాలను నమోదు చేసుకుని అనుమతులను పొందవచ్చని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభతర పద్ధతిలో అనుమతులు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## కలకొండ గ్రామంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన చింతపల్లి వెంకటయ్య గౌడ్



**మాడుగుల్.ఆగస్టు 17 మనవార్త ప్రతినిధి** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం చేస్తున్న కలకొండ గ్రామ ముద్దుబిడ్డ చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఈరోజు కలకొండ గ్రామంలో చనిపోయిన రెండు కుటుంబాలు 1.బూరెల రాములు సన్నాఫ్ పర్వతాలు గౌడ్ అలాగే 2.నకిరే కంటి శారద వైఫ్ ఆఫ్ యాదయ్య. ఇట్టి కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి ఓదార్చి అధైర్య పడవద్దని ధైర్యం చెప్పి తమ వంతు సహాయంగాఅట్టికుటుంబాలకుఒకకుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మృతుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కలకొండ గ్రామంలో చనిపోయిన తమ కుటుంబ సభ్యులకు తమ సొంత డబ్బులతో చింతపల్లి వెంకటయ్య గౌడ్.సహాయం చేయడం జరిగిందని అతనికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకొండ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## కోట మైసమ్మ ఆశీస్సుల తో తలకొండపల్లి ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలి



**తలకొండపల్లి ఆగస్టు 17 మన వార్త ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెదక్ పల్లి గ్రామంలో కసిరెడ్డి విజేందర్రెడ్డి కుటుంబం నిర్మించిన కోట మైసమ్మ దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకొని ఈరోజు కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కళ్యాణం ఎంతో రంగ రంగ వైభవంగా సాగింది. ఇట్టి కార్యక్రమానికి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట మైసమ్మ ఆశీస్సులు తలకొండపల్లి ప్రజలకుఎల్లప్పుడూఉండాలని ప్రజలందరూ ఆమె దయ వల్ల సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోట మైసమ్మ అమ్మవారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు వెంకట్ రామ్ రెడ్డి. అల్వాల్ రెడ్డి. నాయకులు తిరుపతి రెడ్డి. మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ గౌడ్. కరుణాకర్ రెడ్డి. నరేందర్ గౌడ్. రాజు. వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చాలు నడవాలన్నా కష్టమే...



**చిన్న శంకరం పేట ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి నుండి నార్సింగ్ మండలం శేరిపల్లి వెళ్లే మట్టి రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది, రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరైన పనులు చేపట్టకపోవడంతో రాకపోకలకు కష్టంగా మారింది, దారి పొడవున పూర్తిగా గుంతల మయం కావడంతో ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది అసలే వర్షాకాలం చినుకు పడితే రోడ్డు సముద్రాన్ని తలపిస్తుంది, శంకరంపేట నుండి నార్సింగ్ వరకు వెళ్లే రోడ్డు నుండి షేర్ పల్లి గ్రామం గుండా మిర్జాపల్లి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు పనులు చేసేందుకు కోటి రూపాయల నిధులు మంజూరి అయినప్పటికీ సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో రోడ్డు అద్వానంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షేర్ పల్లి నుండి హైదరాబాద్ ఉపాధి కోసం ప్రతిరోజు వెళ్లే ప్రజలు మిర్జాపల్లి రైల్వే స్టేషన్ వచ్చి రైల్లో రోజువారి కూలి చేసేందుకు సికింద్రాబాద్ వెళ్తుంటారు, తిరుగు ప్రయాణంలో మిర్జాపల్లి నుండి షేర్ పల్లి రాత్రి సమయంలో ఈ రోడ్డుపై ప్రయాణిస్తుంటే ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని షేర్ పల్లి, మిర్జాపల్లి, గ్రామాల ప్రజలు కొడుతున్నారు.

# పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత




**-సీఐ మచ్చ శివకుమార్ .....**
**హనుమకొండ, ఆగస్టు 17 (మన వార్త ప్రతినిధి):** హనుమకొండ నక్కలగుట్ట కు చెందిన ఇందిరా అనే మహిళ షాపింగ్ నిమిత్తం హనుమకొండ చౌరస్తా లో ఆమె తన లక్ష 30 వేల రూపాయల విలువగల ఐఫోన్ ని పోగొట్టుకున్నది ఆమె సి ఈ ఐ ఆర్ పోటోలో నమోదు చేయడమే కాకుండా వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా,హనుమకొండ పోలీస్ వారు వెంటనే స్పందించి అట్టి ఫోన్ ని గుర్తించి ఆమెకు అప్పగించడం జరిగినది ఫోన్ ని గుర్తించి అప్పగించడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది అశోక్ మరియు రావుఫ్ లను సిఐ అభినందించారు.

# యంగ్‌గా కనిపించాలనుకుంటున్నారా?




ఇప్పుడున్న బిజీ లైఫ్ లో టైముకు తినడం లేదు. కంటికి సరిపడా నిద్ర ఉండడం లేదు. మారిన ఆహారపు అలవాట్లు కూడా ఆరోగ్యం పై ప్రభావం చూపిస్తుంటాయి. చాలా మంది తక్కువ వయసులోనే అలసిపోయినట్లు, బలహీనంగా లేదా వృద్ధులుగా కనిపిస్తుంటారు. ముఖ్యంగా చర్మంపై ముడతలు, వదులుగా ఉండటం లేదా కాంతి లేకపోవడం మీరు మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన సంకేతాలు. దీని వల్ల మహిళలు ఎక్కువగా సమస్యలను ఎదుర్కొంటారు. చాలా సార్లు వారు ఈ లక్షణాలను విస్మరించి, వాటిని సౌందర్య సాధనాలు లేదా మేకప్ ద్వారా దాచడానికి ప్రయత్నిస్తారు. కానీ నిజం ఏమిటంటే శరీరానికి లోపలి నుంచి పోషణ లభించకపోతే, చర్మంపై నిజమైన మెరుపు కనిపించదు. మీ ముఖం వయస్సుతో పాటు మరింత మెరిసిపోవాలంటే పలు రకాల పండ్లను డైట్ లో చేర్చుకుంటే యంగ్ గా, అందంగా కనిపిస్తారంటున్నారు నిపుణులు. నారింజ పండు మీకు సహజమైన మెరుపును ఇవ్వడమే కాకుండా, మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నారింజ పండ్లు విటమిన్ సి కి మంచి మూలం. ఇది చర్మం కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. కొల్లాజెన్ మన చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. ఇది వృద్ధాప్య సంకేతాలు కనిపించకుండా నిరోధిస్తుంది. ఇది ముడతలను కూడా తగ్గిస్తుంది.నేరేడు పండులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. అంతేకాకుండా, విటమిన్ సి అధికంగా ఉండే ఈ పండు కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇది చర్మాన్ని బిగుతుగా, మెరుస్తూ కనిపించేలా చేస్తుంది. దానిమ్మలో పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరంలోని రక్త లోపాన్ని తీరుస్తుంది. ఇది ముఖంలోని మచ్చలను కూడా తొలగిస్తుంది. ఇది రక్త ప్రసరణను కూడా ప్రోత్సహిస్తుంది. రోజూ ఒక దానిమ్మ తినడం ద్వారా వృద్ధాప్య లక్షణాలను నివారించుకోవచ్చు.ప్రతి ఒక్కరూ ఆపిల్ తినడానికి ఇష్టపడతారు. ఆపిల్ లో ఉండే ఫైబర్, విటమిన్ సి చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతాయి. ఇది ముడతలను కూడా తగ్గిస్తుంది. దీన్ని ఆహారంలో చేర్చుకుంటే చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది.

## అమ్మ నాన్న లేని నిరుపేద అమ్మాయి పెళ్ళికి 5000 ఆర్థిక సాయం చేసిన మిత్ర ఫౌండేషన్ సభ్యులు



**కల్వకుర్తి ఆగస్టు 17 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణానికి చెందిన కొప్పుల మహేశ్వరి (20) అనే అమ్మాయి వివాహనికి మిత్ర ఫౌండేషన్ ద్వారా 5000 వేల రూపాయలను ఇంటి వద్దకు వెళ్లి అందజేసిన మిత్ర ఫౌండేషన్ సభ్యులు.అనంతరం వారు మాట్లాడుతూ మహేశ్వరి తండ్రి బాలయ్య,తల్లి బాలమణి 2012,13 సంవత్సరాలలోచనిపోయారు. అప్పటి నుండి మహేశ్వరి ని మామ రామస్వామి చూసుకుంటూ వచ్చారు. మామ రామస్వామి కేఎల్ఐ కాలువలో పడి చనిపోవడంతో మహేశ్వరికి పెద్ద దిక్కు గా అమ్మమ్మ నిలిచింది. ఆరోగ్యం బాగా లేక అమ్మమ్మ చనిపోవడంతో మహేశ్వరి బాధ భరించలేక చాలా ఏడ్చింది.దీంతో ఆమె కు ఆసరాగా మేనమామ భార్య జ్యోతి దగ్గరికి తీసుకొని చూసుకుంటుంది. మహేశ్వరికి ఒక పెళ్లి సంబంధం కుదరడంతో బాగాఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం చేయడం జరిగిందని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీ ర్వదించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి





**నిజాంపేట ఆగష్టు 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల మంజుల బాల్ రెడ్డి,ల కుమార్తె నిఖిత వివాహం రామయంపేటలోని కల్యాణ శుభ వేదికలో జరిగిన వివాహానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సొసైటీ చైర్మన్లు బాజా చంద్రం అందేకొండల్ రెడ్డి,మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,రంజిత్ గౌడ్,అబ్దుల్ అజీజ్,మౌవురం రాజు,ఆకుల మహేష్, రెడ్డిశెట్టి రవీందర్ సంగు స్వామి, బిజ్జా సంపత్,శ్యామ్ రెడ్డి,భాజా తిరుమల్, తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట యువజన అధ్యక్షుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్



**మొయినాబాద్ ఆగష్టు 17:(మన వార్త ప్రతినిధి)** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ మరియు మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య వివిధ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు వివాహ వేడుకలు పాల్గొన్నారు.

# బార్లీ గింజలను చీప్‌గా చూడకండీ



బార్లీ గింజలను గర్భిణీలు మాత్రమే తీసుకుంటారని చాలా మంది అనుకుంటారు. నిజానికి, ఇవి ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. బార్లీ గింజల ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. వీటిని గర్భిణీలు మాత్రమే తీసుకుంటారని చాలా మంది అనుకుంటారు. నిజానికి, ఇవి ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రతి ఉదయం బార్లీ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందచ్చుట. ఇది పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుంది . ముఖ్యంగా ఇది హైడ్రేషన్, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది శరీరం నుంచి మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది. అందుకే ఆరోగ్య నిపుణులు.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ బార్లీ నీటిని తాగాలని సిఫార్సు చేస్తున్నారు. బార్లీ నీటిలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల ఇది కడుపు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బార్లీ నీటిని రోజూ తాగడం వల్ల గుండెల్లో మంట, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాకుండా ఇది మూత్రపిండాల పనితీరుకు కూడా సహాయపడుతుంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు ప్రతిరోజూ బార్లీ నీరు తాగడం వల్ల ఆరోగ్యం బాగుంటుంది. ఈ నీటిని ప్రతిరోజూ తాగడం వల్ల శరీరం నుంచి హానికరమైన పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం నిర్విషీకరణను సులభతరం చేస్తుంది. అంతేకాకుండా ఈ నీరు కిడ్నీ ఇన్ఫెక్షన్లు, రాళ్ళు వంటి సమస్యల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. బార్లీ నీరు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని రోజూ తాగడం వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. డయాబెటిస్ తో బాధపడేవారు ఈ నీటిని తాగడం ద్వారా ఈ వ్యాధిని తగ్గించుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే వైద్యులు డయాబెటిస్ ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం గ్లాసు బార్లీ నీరు తాగాలని సలహా ఇస్తున్నారు.

# తెల్లబఠానీ ఆరోగ్యానికి మంచిదేనా?



తెల్ల బఠానీలు తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ బఠానీలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల రోజువారీ ఆహారంలో బఠానీలను చేర్చుకోవాలి. మార్కెట్లో బఠానీ కొనడానికి వెళ్లినప్పుడు అక్కడ తెల్ల, పచ్చ బఠానీ కనిపిస్తాయి. తెల్ల బఠానీలు తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ బఠానీలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల రోజువారీ ఆహారంలో బఠానీలను చేర్చుకోవాలి. మార్కెట్లో బఠానీ కొనడానికి వెళ్లినప్పుడు అక్కడ తెల్ల, పచ్చ బఠానీ కనిపిస్తాయి. వీటిల్లో ఏది కొనాలి అనే దానిపై చాలా మందికి క్లారిటీ ఉండదు. చాలా మంది తెల్ల బఠానీలు ఆరోగ్యానికి మంచివికావని భావిస్తుంటారు. కానీ నిజానికి.. పచ్చ బఠానీలే కాదు తెల్ల బఠానీలూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. తెల్ల బఠానీలలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. అంతేకాకుండా వీటిలో ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. అయితే జీర్ణ సమస్యలు ఉంటే మాత్రం పచ్చ బఠానీలకు బదులు తెల్ల బఠానీలను ఆహారంలో చేర్చుకోవాలి. ఇది కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. బఠానీలు రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. తెల్ల బఠానీలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఇది డయాబెటిస్‌ను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒకవేళ ఎవరికైనా తక్కువ రక్తపోటు ఉంటే, ఈ బఠానీలు ప్రయోజనకరంగా ఉంటాయి. అవి రక్త పరిమాణాన్ని పెంచడంలో కూడా సహాయపడతాయి. కాబట్టి బఠానీలను ఆహారంలో తప్పక చేర్చుకోవాలి. తద్వార పోషకాలు సమృద్ధిగా అందుతాయి.

# మంచి ప్రతిఫలం దక్కింది




జీ5 తెలుగు గ్రామీణ తెలంగాణ ప్రాంతంలోని మూలాల్ని ప్రతిబింబించేలా 'మోతెవరి లవ్ స్టోరీ'ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చింది. అనిల్ గీలా, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ఈనెల 8నుంచి ప్రీమియర్ అవుతూ విశేష స్పందనను దక్కించుకుంది. శివ కృష్ణ బుర్రా రచన, దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో మురళీధర్, సదన్న, విజయ లక్ష్మి, సుజాత ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, మై విలేజ్ షో బ్యానర్‌లపై మధుర శ్రీధర్, శ్రీరామ్ శ్రీకాంత్ నిర్మించిన ఈ సిరీస్ ప్రస్తుతం సక్సెస్‌ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో మేకర్స్ నిర్వహించిన బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌లో హీరో అనిల్ గీలా మాట్లాడుతూ, 'మా సిరీస్‌ని సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్ అందరికీ థ్యాంక్స్. ఈ సిరీస్ చూస్తే మన ఇంట్లో జరిగే కథలానే అనిపిస్తుంది. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన జీ5 టీంకు థ్యాంక్స్. మేం పడిన కష్టానికి తగిన మంచి ప్రతిఫలం వచ్చింది' అని అన్నారు.నిర్మాత శ్రీరామ్ శ్రీకాంత్ మాట్లాడుతూ, 'ఇది మన తెలంగాణ కథ అయినా అందరూ చూసేలా తెరకెక్కించాం. ఇక ముందు మా నుంచి ప్రపంచ స్థాయి కంటెంట్ వస్తుంది' అని చెప్పారు. 'ఈ సిరీస్‌ను మా నాన్నకి అంకితం చేస్తున్నాను. మావి గల్ఫ్ బతుకులు.. గల్ఫ్ మెతుకులు. ఇందులోని ఫ్లాష్ బ్యాక్‌లో క్యాసెట్ సీన్‌ను నా జీవితంలో చూశాను. నాకంటే మా నాన్నకే సినిమాలంటే ఎక్కువగా ఇష్టం. సిరీస్ కోసం మా టీం అంతా చాలా కష్టపడింది. శ్రీకాంత్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆయన సపోర్ట్ లేకపోయి ఉంటే ఈ సిరీస్ ఇంత గొప్పగా వచ్చేది కాదు. అనిల్ ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డాడు. వర్షిణి, మాన్సీ అందరూ అద్భుతంగా నటించారు. ఆడియెన్స్ చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు' అని దర్శకుడు శివ కృష్ణ బుర్రా తెలిపారు.

# ధర్మ ప్రొడక్షన్స్‌కు 'మిరాయ్' హిందీ రైట్స్



హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న 'మిరాయ్' లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ 'మిరాయ్' లోకి వచ్చారు. తన ప్రతిష్టాత్మక బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్, మిరాయ్ హిందీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ సొంతం చేసుకుంది. తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. మిరాయ్‌లో మనోజ్ మంచు విలన్‌గా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహి ంచడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మిరాయ్ 2డి , 3డి ఫార్మాట్‌లలో ఎనిమిది భాషల్లో సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# మృణాల్ పాత వీడియోపై దుమారం



సక్సెస్ రేట్ అంత గొప్పగా లేకపోయినా.. ప్రస్తుతం ఇండియాలో మంచి ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో మృణాల్ ఠాకూర్ ఒకరు. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న లాంటి చిత్రాలతో ఆమె మంచి గుర్తింపే సంపాదించింది. ఇటు తెలుగులో, అటు హిందీలో ఆమెకు అవకాశాలకు లోటు లేదు. అందాలకు లోటు లేని మృణాల్‌కు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగే వేరు. తన మాట తీరు కూడా ఆకట్టుకునేలానే ఉంటుంది. కానీ ఇలాంటి టైంలో ఆమె ఒక అనుకోని వివాదంతో వార్తల్లోకి వచ్చింది. మృణాల్ సినిమా హీరోయిన్ కావడానికి ముందు సీరియళ్లలో నటించిన సంగతి తెలిసిందే. ఆ టైంలో ఒక కోస్టార్‌తో కలిసి కనిపించిన వీడియోలో ఒకప్పటి స్టార్ హీరోయిన్ బిపాసా బసు గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.అందులో తన పక్కనున్న నటుడిని ఉద్దేశించి.. నువ్వు ఎలాంటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నావు అని అడుగుతూ.. కండలు ఉన్న అమ్మాయిని చేసుకుంటావా అంది మృణాల్. అతను ఔనన్నట్లుగా మాట్లాడితే.. "సరే వెళ్లి బిపాసాను పెళ్లి చేసుకో" అని మృణాల్ వ్యాఖ్యానించింది. అంతే కాక బిపాసా కంటే తాను చాలా అందంగా ఉంటానని కూడా మృణాల్ కామెంట్ చేసింది. అప్పట్లో మృణాల్‌కు గుర్తింపు లేకపోవడం వల్ల ఆ వీడియో వెలుగులోకి రాలేదేమో. కానీ ఇప్పుడు ఉన్నట్లుండి ఆ వీడియో సోషల్ మీడియాలో తిరుగుతోంది. బిపాసా ఫ్యాన్స్ మృణాల్ మీద మండిపడుతున్నారు. ఇదే టైంలో బిపాసా పెట్టిన ఇన్‌స్టా పోస్టు చూస్తే.. మృణాల్‌కు కౌంటర్ వేసినట్లే కనిపిస్తోంది. బలమైన మహిళలు ఒకరికొకరు సాయం చేసుకుంటారని.. అందమైన అమ్మాయిలు కూడా కండలు పెంచాలని.. అప్పుడే బలంగా ఉంటారని.. కండలు పెంచితే శారీరకంగానే కాక మానసికంగా కూడా బలంగా ఉంటారని ఆమె ఆ పోస్టులో పేర్కొంది. అది చూస్తే మృణాల్ ఒకప్పటి వ్యాఖ్యలకు ఇప్పుడు బిపాసా కౌంటర్ ఇచ్చిందనడంలో సందేహలేమీ లేనట్లే.

# సౌత్ క్యారెక్టర్లే గొప్ప...



సౌత్‌లో కొన్ని సినిమాలు చేసి బాలీవుడ్‌కు వెళ్లే హీరోయిన్లందరూ.. ఇక్కడి సినిమాలను తక్కువ చేసి మాట్లాడ్డం ఎన్నో సందర్భాల్లో జరిగింది. చాలామంది ఇక్కడి సినిమాలను డీగ్రేడ్ చేసిన వాళ్లే. కెరీర్ బాగున్నంత కాలం తమ వద్దకు వచ్చే గ్లామర్ పాత్రలకు ఓకే చెప్పి సినిమాల్లో నటిస్తారు. కానీ ఇక్కడ డౌన్ అయి అక్కడ కొన్ని మంచి పాత్రలు పడగానే.. సౌత్ వాళ్లు తమ టాలెంట్‌ను గుర్తించలేదని.. గ్లామర్ డాల్ లాగా చూశారని.. సరైన పాత్రలు ఇవ్వలేదని బురదజల్లే ప్రయత్నం చేస్తారు. ఐతే పూజా హెగ్డే మాత్రం దీనికి భిన్నంగా మాట్లాడి ఆశ్చర్యపరిచింది. ఆమె స్వతహాగా బాలీవుడ్ హీరోయినే. కానీ తెలుగు, తమిళంలోనే మంచి పాత్రలు పడ్డాయి.హిట్లు కూడా ఇక్కడే వచ్చాయి. ఐతే ఈ మధ్య తెలుగులో ఆమెకు ఛాన్సులు తగ్గాయి. తమిళంలో కొంచెం బిజీ అయింది. హిందీలో కూడా అవకాశాలకు లోటు లేదు. ఐతే ఒక ఇంటర్వ్యూలో పూజా మాట్లాడుతూ.. బాలీవుడ్ తనకు సరైన పాత్రలు ఇవ్వలేదని వాపోయింది. అక్కడి వాళ్లు తనను గ్లామర్ హీరోయిన్ లాగే చూశారని.. పెద్దగా గుర్తింపు లేని పాత్రలే ఇచ్చారని వ్యాఖ్యానించింది. కానీ సౌత్ సినిమాల్లో మాత్రం తనకు మంచి మంచి క్యారెక్టర్లు దొరికాయని ఆమె చెప్పింది. చివరగా తాను నటించిన 'రెట్రో' సినిమాలో కార్తీక్ సుబ్బరాజ్ అద్భుతమైన పాత్ర డిజైన్ చేశాడని.. తాను ఎలా పెర్ఫామ్ చేయగలనో ఆ సినిమా చూపించిందని ఆమె చెప్పింది. ఇలాంటి పాత్రలు మరిన్ని చేయాలని ఉందని పూజా పేర్కొంది. తెలుగులో కూడా పూజా అరవింద సమేత, రాధేశ్యామ్ లాంటి చిత్రాల్లో నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలే చేసింది. బాలీవుడ్లో మాత్రం 'మొహెంజదారో'లో మినహాయిస్తే దాదాపుగా అన్నీ గ్లామర్ క్యారెక్టర్లే చేసింది పూజా.

# అల్లు అరవింద్ మాటల్లో నిగూఢార్థం





సైమా అవార్డుల ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. టాలీవుడ్ కు ఏడు జాతీయ అవార్డులు వచ్చినా ఇండస్ట్రీ సత్కరించుకోలేదని, కానీ సైమా ఆ చొరవ తీసుకుని మంచి పని చేసిందని మెచ్చుకుంటూ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఇండస్ట్రీలో ఎవరి కుంపటి వాళ్లదే కాబట్టి ఎవరిని ఏం అనలేం అనే తరహాలో అన్న మాటలు ఒకరిని ఉద్దేశించినవి కాకపోయినా అందులో నిగూడార్థం అర్థం చేసుకోవాల్సిన అవసరం చాలా ఉంది. ఊరికే వివాదం కోసం యథాలాపంగా ఏదో అనేయడం కాదు. ప్రాక్టికల్ గానే ఉన్నారని విశ్లేషించుకుంటే అర్థమవుతుంది. నిజంగానే నేషనల్ అవార్డు విజేతలను తెలుగు పరిశ్రమ సెలెబ్రేట్ చేసుకోలేదు. ఇప్పటిదాకా ఎందరో అగ్రహీరోలకు కలగా మిగిలిన ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ నిలిచాడు. మొత్తం ఏడు విభాగాల్లో మన సత్తా బయట పడింది. కానీ సన్మానం చేసే దిశగా ఎవరూ ఆలోచించలేదు. ఫిలిం ఛాంబర్, మా అసోసియేషన్, దర్శకుల సంఘం, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎవరూ చొరవ తీసుకోలేదు. కొందరు ట్విట్టర్ లో కంగ్రాట్స్ చెప్పి చేతులు దులుపుకున్నారు తప్పించి అంతకు మించి ఏం లేదు. సంధ్య థియేటర్ దుర్ఘటనలో బన్నీకి బెయిల్ వచ్చినప్పుడు ప్రత్యక్షంగా కలిసిన వాళ్ళలో సగం మంది జాతీయ అవార్డు వచ్చిన టైంలో కలిసి ఉండరు. థియేటర్ వ్యవహారాలు, ఓటిటి హక్కులు, పైరసీ భూతం ఇలా బోలెడు సమస్యలు వేధిస్తుంటే ఎవరూ ఒక తాటిపైకి రావడం లేదు. తమ కొత్త రిలీజ్ హడావిడి అయిపోగానే మిగిలినవి తమకు సంబంధం లేదన్నట్టు వ్యవహరించే వాళ్లే ఎక్కువ. దిల్ రాజు, నాగవంశీ లాంటి అగ్ర నిర్మాతలు ఈ విషయంలో ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు కానీ ఎవరైనా వింటేగా. అందుకే అల్లు అరవింద్ ఇవాళ పబ్లిక్ స్టేజి మీద కుంపటి కామెంట్లు చేయాల్సి వచ్చింది. థియేటర్ల బంద్ ఇష్యూ వచ్చినప్పు కూడా ఇదే తంతు జరిగింది. ఆయన అన్నంత మాత్రాన ఏదో మార్పు వస్తుందని కాదు కానీ అందరూ కనీసం ఆలోచిస్తేనైనా మంచిదే.

# హృతిక్ బిజినెస్ మైండ్ బ్లోయింగ్

# కొత్త ప్రాజెక్ట్

బాలీవుడ్‌లో గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ యాక్షన్, రొమాన్స్, డాన్స్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ ఇప్పుడు ఆయన చూపు కేవలం వెండితెరపైనే కాకుండా రియల్ ఎస్టేట్ వైపు కూడా మళ్లింది. బాలీవుడ్ నటులు పెట్టుబడులు పెట్టే ఫీల్డ్‌లో రియల్ ఎస్టేట్ ముఖ్యమైనదే. కానీ హృతిక్ వేసిన ఈ అడుగు మాత్రం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల హృతిక్, తన తండ్రి రాకేష్ రోషన్‌తో కలిసి 'హెచ్‌ఆర్‌ఎక్స్ డిజిటెక్' అనే కంపెనీ ద్వారా అంధేరీ ఈస్ట్‌లోని చందీవాలీ ప్రాంతంలో మూడు భారీ కమర్షియల్ ఫ్లాట్స్‌ను సొంతం చేసుకున్నారు. మొత్తం 13,546 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాపర్టీ కోసం సుమారు రూ. 31 కోట్లు ఖర్చు చేశారు. అంతేకాదు, ఈ స్పేస్‌ను పూర్తి స్థాయి హై-ఎండ్ ఫెసిలిటీస్‌తో తీర్చిదిద్దేందుకు మరో రూ. 3 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు.ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ఏంటంటే.. ఈ ప్రాపర్టీ కేవలం బిజినెస్ కోసం కాదు, హృతిక్‌కి కొత్త డ్రీమ్ ప్రాజెక్ట్‌కి బేస్ అవుతుందట. ఆయన డైరెక్టర్‌గా మారతాడనే వార్తలు చాలా రోజులుగా చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు ఈ కొత్త కమర్షియల్ స్పేస్‌లోనే తన కొత్త సినిమా ప్రీ-ప్రొడక్షన్ వర్క్ మొదలుపెట్టాలని భావిస్తున్నాడట. హృతిక్ దర్శకత్వంలో సినిమా వస్తే, అది బాలీవుడ్‌లోనే కాదు, పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టిస్తుందన్న నమ్మకం ఫ్యాన్స్‌లో ఉంది. ఇది హృతిక్ రియల్ ఎస్టేట్‌లో వేసిన మొదటి అడుగు కాదు. గత ఏడాదే ఆయన అంధేరీలో రూ. 6.75 కోట్లకు మూడు రెసిడెన్షియల్ ఫ్లాట్స్‌ను కొనుగోలు చేశారు. ఇది చూస్తుంటే, హృతిక్ బిజినెస్ మైండ్‌తో ముందుకు వెళ్తున్నాడని చెప్పొచ్చు. సినిమాలతో పాటు ఇలాంటి పెట్టుబడులు ఆయన ఫ్యూచర్‌కి సేఫ్ గేమ్ ప్లాన్‌గా మారవచ్చు. సోషల్ మీడియాలో ఈ వార్త వెలుగులోకి రాగానే ఫ్యాన్స్ రియాక్షన్స్ ఊపందుకున్నాయి. 'హృతిక్ కేవలం యాక్షన్ కింగ్ కాదు.. బిజినెస్ కింగ్ కూడా' అంటూ కామెంట్స్ వస్తుంటే, కొందరు 'డైరెక్టర్ హృతిక్ కోసం రెడీ అవుతున్నాం' అని ఎగ్జైట్ అవుతున్నారు. ఇండస్ట్రీ వర్గాల మాటల్లో, 'హృతిక్ ఎంటర్ చేసిన ప్రాజెక్ట్ ఏదైనా.. అది క్లాస్, మాస్ రెండు మిక్స్ అయినదే' అంటున్నారు. మొత్తానికి, హృతిక్ రోషన్ ఈ కమర్షియల్ డీల్‌తో మరోసారి వార్తల్లో నిలిచాడు. యాక్షన్, డాన్స్, నటనలో తన స్టాండర్డ్ ఏ రేంజ్‌లో ఉందో, ఇప్పుడు బిజినెస్ మూవ్స్‌తో కూడా అదే లెవెల్‌లో ఉండబోతున్నాడని క్లియర్ అవుతోంది. ఇక ఆయన డైరెక్టర్‌గా ఎప్పుడు ఫస్ట్ క్లాప్ కొడతాడో చూడాలి. అప్పటివరకు, ఈ రియల్ ఎస్టేట్ డీల్‌కి ఇండస్ట్రీలో బజ్ మాత్రం హైగానే ఉండబోతోంది.

# దీని కోసమేగా ఫ్యాన్స్ ఎదురుచూపులు..?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కొంత కాలం క్రితం గేమ్ చెంజర్ అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. మంచి అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంలో విఫలం అయింది.చరణ్ ప్రస్తుతం ఉప్పెన మూవీ దర్శకుడు అయినటువంటి బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది అనే సినిమాలో హీరో గా నటిస్తున్నాడు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో హీరోయిన్గా నటిస్తూ ఉండగా ... జగపతి బాబు , శివరాజ్ కుమార్ , దివ్యాందు ఈ మూవీ లో కీలకమైన పాత్రలలో కనిపించబోతున్నారు. ఏ ఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీ ని వచ్చే సంవత్సరం మార్చి 26 వ తేదీన విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.ఈ సినిమా తర్వాత చరణ్ , సుకుమార్ దర్శకత్వంలో మూవీ చేయనున్నాడు. ఇప్పటికే అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. కొన్ని సంవత్సరాల క్రితం చరణ్ , సుకుమార్ కాంబోలో రంగస్థలం అనే సినిమా వచ్చింది. ఈ సినిమా ఆ సమయంలో అదిరిపోయే రేంజ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. రంగస్థలం లాంటి బ్లాక్ బాస్టర్ తర్వాత ఈ కాంబోలో మూవీ రాబోతుంది అనే వార్త బయటకు రావడంతోనే ఈ కాంబో మూవీ పై ప్రేక్షకులు అంచనాలు తారా స్థాయికి చెరిగిపోయాయి. తాజాగా చరణ్ , సుకుమార్ కాంబో మూవీ కి సంబంధించిన క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అసలు విషయం లోకి వెళితే ... సుకుమార్ , చరణ్ తో రంగస్థలం మూవీ కి సీక్వల్ ని రూపొందించాలి అని ఆలోచనలో ఉన్నట్లు , అందుకు సంబంధించి ఒక ఆలోచనను కూడా ఆయన ఖరారు చేసుకున్నట్లు , ప్రస్తుతం దాని పైనే సుకుమార్ పని చేస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com